RNI NO. APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 18 । జూన్ । 2026

## ఏరియా వర్క్‌షాప్ సమస్యలను పరిష్కరించాలి

## హెచ్ఓడీకి ఐఎన్‌టీయూసీ వినతి



**కొత్తగూడెం, సింగరేణి, జూన్ 18 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ నాయకులు గురువారం వర్క్‌షాప్ హెచ్ఓడీ జె. క్రిస్టఫర్‌కు మెమరాండం అందజేశారు. వర్క్‌షాప్‌లో టెక్నీషియన్లు రిటైర్మెంట్ కావడంతో ఖాళీ అయిన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని కోరారు. కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల వర్క్ ఇక్కడే జరుగుతుండటంతో పనిభారం ఎక్కువగా ఉందని, ప్లేడేలు తక్కువగా ఉండటం వల్ల ఒక్కో ఉద్యోగికి మూడు నెలలకు ఒకసారే ప్లేడే వస్తుందని, కావున ప్లేడేలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్క్‌షాప్ స్టోర్స్‌లో క్లర్క్, మెటీరియల్ ఇష్యూ కోసం జనరల్ అసిస్టెంట్‌ను నియమించాలని, ఉద్యోగుల కోసం టీ, టిఫిన్ క్యాంటీన్ హాల్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి సంస్థ ఇచ్చే ఉత్తమ ఉద్యోగి అవార్డును వర్క్‌షాప్ ఉద్యోగులకు కూడా ప్రతి ఏటా అందించేలా చూడాలని వివరించారు. అదేవిధంగా పంపు సెక్షన్, మిషన్ షాప్ సెక్షన్, ఇండోర్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్లకు ఈవోటీ సౌకర్యం కల్పించాలని, సీఎం పీఎఫ్ లెక్కల స్లిప్పులను సకాలంలో అందించాలని కోరారు. కాలనీల్లో, 33/3.3 కేవీ విభాగంలో బ్యాక్ షిఫ్ట్‌లో పనిచేసే టెక్నీషియన్లు, ఎం.వి డ్రైవర్లు, జనరల్ అసిస్టెంట్లకు రెయిన్ కోట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన త్రైపాక్షిక సమావేశంలో చర్చించిన అంశాలను కూడా హెచ్ఓడీకి వివరించారు. కారుణ్య నియామకాల్లో పెండింగ్‌లో ఉన్న 355 మంది ఉద్యోగుల పిల్లలకు నియామక పత్రాలు ఇప్పించడంలో కృషి చేసిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ జనక్ ప్రసాద్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను విన్న హెచ్ఓడీ క్రిస్టఫర్ సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, సూపర్‌వైజర్లు బి. వెంకట్ రామ్, రమేష్ బాబు, నాయకులు చందులాల్, తిరుపతి, సముద్రాల శ్రీనివాస్, గౌస్ మహమ్మద్, బొజ్జ వెంకటస్వామి, మహిళా ఉద్యోగులు వెంకట దుర్గ, వాసంతిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమాన్ని

## పరిశీలించిన ఆర్డీఓ





**చుంచుపల్లి, జూన్ 18 (తెలంగాణ వాణి)**
మండలంలోని ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల రైతు వేదికలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక సారాంశ సవరణ ( ఎస్ ఐ ఆర్ ) శిక్షణ కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, కొత్తగూడెం ఆర్డీవో డి మధు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు శిక్షణ కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితా ప్రత్యేక సారాంశ సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే విధానంపై బీఎల్‌వోలు, బీఎల్ఏలకు ఆర్డీవో మధు, చుంచుపల్లి మండల తాసిల్దారు నాగరాజు పలు సూచనలు, సలహాలు అందించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ, తొలగింపులు, మార్పులు వంటి అంశాల్లో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

## కలుషితమైన నీటిని విడుదల చేసి ప్రజల

## ప్రాణాలతో చెలగాటమా

### వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

### సిపిఎం పార్టీ మదిర నియోజకవర్గ ఇన్చార్జి మడిపల్లి గోపాలరావు ఆగ్రహం

**ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం, జూన్ 18 (తెలంగాణ వాణి )**



మధిర నియోజక వర్గంలో వైరా రిజర్వాయర్ నుండి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తుంటే ఎరుపాలెం మండలం మామునూరు పేట చెరువులో నీళ్లు ఉన్నవి ఉన్నట్లు ఫిల్టర్ చేయకుండా కలుషితమైన నీటిని మండలంలోని 17 గ్రామాలకు ఎందుకు పంపిణీ చేస్తున్నారో చెప్పాలని అధికార పార్టీ నాయకుల స్వార్థం సంపాదన కోసం చచ్చిన కప్పలు చేపలు బల్లులు పాసితో కూడిన మురికి దుర్వాసన కలిగిన నీరు సరఫరా చేస్తుంటే అధికారులు కళ్ళు మూసుకొని నిద్రపోతున్నారని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి మడుపల్లి గోపాలరావు ప్రశ్నించారు. మండల పరిధిలోని మామునూరు పేట చెరువు వద్ద నిర్మించిన నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ పంప్ హౌస్ ను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని ధర్నా చేసినా ప్రజా ప్రతినిధులు, అధికారులలో మార్పు రాలేదని విమర్శించారు. వైరా రిజర్వాయర్ నుండి వచ్చే మిషన్ భగీరథ నీళ్లను మాత్రమే అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. అధికారులు మొద్దు నిద్రని విడనాడి పైపులు పగిలిపోయి లీకేజీ అవుతున్న పైపులకు మరమ్మతులు చేసి నీళ్లు కలుషితం కాకుండా స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ లాలా, కన్నెబోయిన శ్రీను, పొట్టేటి వెంకట నారాయణ రెడ్డి, కరీం, సుందరరావు తదితరులు పాల్గొన్నారు...

# ఉద్యమ స్ఫూర్తిని చెరిపేసే కుట్ర

### టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత

### తెలంగాణ భావజాలంపై ప్రభుత్వం దాడి

### పవన్ కళ్యాణ్ వ్యాఖ్య లపై దేశద్రోహం కేసు

### నమోదు చేయాలి

**కరీంనగర్: జూన్ 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి గౌరవిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండున్నరేళ్లు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని టీఆర్ఎస్ అధినేత్రి కల్వ కుంట్ల కవిత విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఉద్యమకారుల సమస్యలపై పోరాటం చేస్తుంటే ప్రభుత్వం కమిటీలు వేసి కాలయాపన చేస్తోందని, అమరుల కుటుంబాలకు అండగా నిలవడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. జార్ఖండ్ తరహాలో తెలంగాణ ఉద్యమకారులకు రాయితీలు, రిజర్వేషన్లు కల్పించా లని ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపినా స్పందన లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ భావజాలంపై దాడి చేస్తోందని కవిత ఆరోపించారు. రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయుల ఆనవాళ్లను తొలగించడం, తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం, బతుకమ్మకు ప్రాధాన్యత తగ్గించడం వంటివి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే చర్యలని విమర్శించారు. అసెంబ్లీలో చర్చ లేకుండానే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం, ఉద్యమ కాలం



నాటి చారిత్రక గుర్తులను తొలగించడం ఉద్యమ స్ఫూర్తిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్ర భారతిలో కళాకారులకు ప్రాధాన్యత పెంచాలని, గద్దర్ పేరుతో అవార్డుల కంటే జానపద అకాడమీ ఏర్పాటు చేసి కళాకారులను ప్రోత్సహిం చాలని సూచించారు. పవన్ కళ్యాణ్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలిరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమాన్ని వేర్పాటువాదంతో పోల్చడం ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరచడమేనని, అటువంటి వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలపై ఉద్యమ శక్తులు మరింత సంఘటితం కావాలని, భవిష్యత్ కార్యాచరణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపు నిచ్చారు.

## కిన్నెరసానిని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా

## తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, జూన్ 18, జూన్ (తెలంగాణ వాణి)**
కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కిన్నెరసాని ప్రాజెక్టులో అటవీశాఖ రూ.45 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మూడు ప్రత్యేక సఫారీ వాహనాలు, బటర్‌ఫ్లై పార్క్, ఫీడ్ స్టోరేజ్ షెడ్, సీసీ రోడ్డును జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యాటకులు అడవిలో సుమారు 8 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తూ జింకలు, వన్యప్రాణులు, పక్షులను వీక్షించేలా ప్రత్యేక సఫారీ ట్రాక్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరికొత్త సఫారీ రైడ్, బటర్‌ఫ్లై పార్క్‌ల ద్వారా సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా అన్ని వసతులు కల్పించామని చెప్పారు.



కిన్నెరసానిలో బోటింగ్, జింకల పార్కును మరింత ఆధునికీకరించనున్నట్లు వెల్లడించారు. అలాగే క్రాస్ రోడ్డులో నిర్మితమైన హరిత హోటల్‌ను త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, అదనపు నిధులు మంజూరు చేయించి తుదిమెరుగులు దిద్దనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ అధికారి క్రిష్ట గౌడ్, కిన్నెరసాని సర్పంచ్ వజ్ర రామకృష్ణతో పాటు ప్రజాప్రతినిధులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అష్టకష్టాలు

## పడుతున్నారు: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**కొత్తగూడెం, జూన్ 18 (తెలంగాణ వాణి)**
రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. గురువారం కొత్తగూడెంలో సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐ ఆర్), సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించి వ్యక్తిగత ప్రయోజనాలపై దృష్టి పెట్టారని విమర్శించారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులకు సరిపడా యూరియా అందడం లేదని, రైతు భరోసా అమలులో లోపాలు ఉన్నాయని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు లేక నిరుద్యోగ యువత, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు



ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెంను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓట్ల తొలగింపుకు ప్రయత్నాలు జరుగు తున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, కిలారి నాగేశ్వరరావు, వనమా రాఘవేంద్రరావు, కాపు సీతామహాలక్ష్మి, వేల్పుల దామోదర్, కాపు కృష్ణ, బండారు రుక్మేందర్, బాదావత్ శాంతి, కార్పొరేటర్లు గోవాడ గుణచరిత్, వేల్పుల వీరమ్మ, సింధు తపస్వి, మధుచంద్, రాంబాబు, మల్హోత్రా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి

## నావంతు కృషి చేస్తా :

## ఎమ్మెల్యే కూనంనేని

### పండుగ వాతావరణంలో కొత్తగూడెం

### ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం



**కొత్తగూడెం, జూన్ 18 (తెలంగాణ వాణి**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తున్నానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించే విషయమై ఇప్పటికే పలుమార్లు సీఎంతోనూ మాట్లాడనని అన్నారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్బు కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్తో కలిసి ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జర్నలిస్టుల కోసం కొత్తగూడెంలో పది ఎకరాల స్థలాన్ని ఇతరత్రా వాటికి కేటాయించకుండా కాపాడుతున్నానన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు తాను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. నగరంలో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా హామీలతోనే కాలం వెళ్లబుచ్చిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇండ్ల స్థలాల విషయంలో జాప్యం చేస్తుండడం బాధాకారమన్నారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో వెలుగు స్టాఫ్ రిపోర్టర్ కీలక భూమిక పోషించడం అభినందనీయమన్నారు. ఈ ప్రోగ్రాంలో సీనియర్ రిపోర్టర్లు పోతు రాజేందర్, లోగాని శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, యెర్రా ఈశ్వర్, జునుమాల రమేష్, కల్లోజి శ్రీనివాస్, ఉట్టి కొండ రవి, ఎండి షఫీ, మోటమర్రి రామకృష్ణ, శంకర్, లక్ష్మణ్, అఫ్జల్, కృష్ణ గోవింద్, కాగితపు వెంకటేశ్వర్లు, ఐ న్యూస్ ఉమ్మడి రాష్ట్ర ఇన్పుట్ ఎడిటర్ నవీన్, నర్సింహ్మ, పండుగ రేశ్వంత్, రవి, రాజేశ్, కుమార్, నాగాచారి, భాస్కర్, సురేష్, పూర్ణ, పాపారావు, రాజేష్, కృష్ణారావు, సుధాకర్, శ్రీనివాస్, ఉమాకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పీఆర్సీ, పెండింగ్ డీఏలు, బిల్లులు

## వెంటనే విడుదల చేయాలి: పీఆర్టీయూ



**మధిర, జూన్ 18 (తెలంగాణ వాణి):**
పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏలు, పెన్షనర్ల బకాయిలు, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మధిర మండల శాఖ ఆధ్వర్యంలో రెండో రోజు నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పెండింగ్ డీఏలు, పెన్షనర్ల బకాయిల చెల్లింపుపై హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పెండింగ్ డీఏలు, పెన్షనర్ల బకాయిలు, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా హెల్త్ కార్డుల మార్గదర్శకాలను త్వరగా విడుదల చేయాలని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడికి సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందే విధంగా హెల్త్ కార్డుల వ్యవస్థ ఉండాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన బడిబాట, జనగణన విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్ బ్రహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, మండల అధ్యక్షుడు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలే సుధాకర్తో పాటు పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిస్కారం కోసమే ముఖాముఖి

### అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే

### సహించేదిలేదు

### అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

### అందుతాయి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

### సాంబశివరావు

### ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి కార్యక్రమానికి

### అపూర్వ స్పందన

**పాల్వంచ, జూన్ 18 (తెలంగాణ వాణి)**
ప్రజా సమస్యల సత్వర పరిస్కారంకోసమే ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సమస్యలను నేరుగా తెలుసుకోవడంతోపాటు అధికార యంత్రాంగాన్ని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ప్రజలకు చేరువ చేసేందుకు ఈ



కార్యక్రమం దోహదపడుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మనకోసం..మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. వివిధ శాఖల అధికారులు, వివిధ ప్రాంతాలలోని లబ్ధిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అక్కడే ఉన్న అధికారులను వాటిని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పలురకాల వినతులు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులను ప్రజలచెంతకు చేర్చేదుకే తాము ముఖాముఖి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, తహసిల్దార్ దారా ప్రసాద్, ఇంచార్జీ కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ అబ్దుల్ రెహమాన్, టౌన్ ఎస్సై తోట నాగరాజు, అబ్కారీ సీఐ ప్రసాద్, ఎంపిడిఓ, ఫారెస్ట్ ఆఫీసర్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి గొర్లె అన్నపూర్ణ, చెరుకు భాగ్యలక్ష్మి, దున్నపోతుల మణి, వీ భవిత, దంతబోయిన నరేష్, నాయకులు వీ పద్మజ, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, గిరి, గౌస్ పాషా, మస్తాన్, అహ్మద్ జానీ, కరీం, గొర్లె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డి ఈ లు ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.